రైల్వే స్టేషన్‌కి వెళ్ళాక టైము చూసుకున్నాను. ఆరు కావస్తోంది. ప్లాట్‌ఫాం టికెట్ తీసుకున్నాను. ఒకటో నంబరు ప్లాట్‌ఫాం కొస్త రద్దీగానే ఉంది. లేటు కాకపోయినా నే నెదురు చూసే ట్రైన్ ఇంకా అరగంటకి కానీ రాదు. అంతవరకూ ఆ రద్దీలో నిల్చోలేను. మనసుతోను, మనసుకి నచ్చిన మనుష్యులతోనూ మాట్లాడ్డం తప్ప.... అవసరానికో, అనవసరంగానో అందరితోనూ మాట్లాడలేను. ఒంటరిగా కూర్చొని భవిష్యత్తు గురించి తక్కువగానూ, గతం గురించి ఎక్కువగానూ ఆలోచించడమో, నాలో నేను ఏదో అనుకోవడమో అంటే ఎంతో ఇష్టం నాకు. అందుకే ప్లాట్‌ఫాం చివరక్కి వెళ్ళి అక్క డున్న సిమెంటు బెంచీ మీద కూర్చున్నాను.

ఊహ వచ్చిన దగ్గర్నుండి యూనివర్సిటీ చదువు, నిరుద్యోగం, ఉద్యోగం రావడం, పెళ్ళి - పిల్లలు, పదేళ్ళ సర్వీసు...... విశాఖపట్నంలోనే దొర్లిపోయాయి. తప్పించుకోలేని ట్రాన్స్‌ఫర్ వల్ల ఇష్టం లేకపోయినా ఇక్కడకు వచ్చాను. బాంకు అకౌంటు, గ్యాస్, రేషన్ కార్డు వీటిని అక్కడ నుండి ఇక్కడకు మార్పించుకుంటున్నప్పుడు, కొత్త ఇంట్లో సామాన్లు సర్దుకుంటున్నప్పుడు... నాకు విశాఖపట్నంతో సంబంధం తెగిపోయిం దన్పించి ఎంతో విలవిల్లాడిపోయాను.

సంతృప్తి కలగలేదు. అయినా నేను బయల్దేరక తప్పింది కాదు. నే నెక్కే సిటీ బస్సు వచ్చేవరకూ ఉన్నాడు వాడు.

ఆ తర్వాత నేను వెళ్ళింది 'వసుంధర' దగ్గరకు?

వసుంధర...

నాకు ఆ పే రంటే ఎంతో ఇష్టం. ఆమె అంటే అంతకంటే ఇష్టం. అన్నింటికంటే ఆమె మాటలు, చిన్నగా నవ్వే ఆమె నవ్వు, మెత్తగా ఉండే ఆమె కంఠం అంటే మరీ ఇష్టం. ఆమె పరిచయమైన ఆ ఒక్క సంవత్సరంలో ఆమెతో గడిపిన క్షణాలు నా మనసుకి లేనిదేదో, మనసుకి అత్యవసరమైనదేదో అందించినట్లనిపించేది.

ఆఫీసులో ఖాళీగా ఉన్నప్పు డోసారి రాంబాబుకి వసుంధరతో నాకు ఏర్పడిన పరిచయం గురించి చెప్పి... ఆఖర్న ఆవిడ గురించి నే నసుకుంటున్నవి చెప్పాను.

"ఒరేయ్! ఆవిడ పెళ్ళైనదైనా చాలా మంది పెళ్ళైన వాళ్ళలో ఉండే నిరుత్సాహం, నిరాసక్తత ఆమెలో కన్పించవురా. కొంతమంది చూడూ, ఎప్పుడూ అలసిపోయినట్లు - ఏదో కొండను మోస్తున్నట్లుగా ఉంటారు. ఆ కోవకు మా ఆవిడ కూడా వస్తుందనుకో. ఆవిడలో ఆలాంటి అలసట, చిరాకు ఏమాత్రం కన్పించవురా."

మాటలన్నీ బయటకు వచ్చేయకుండా నన్ను నేను కంట్రోల్ చేసుకోవడానికి చాలా ప్రయత్నం చేస్తున్నాను. అయినా ఆ రోజు అనుకోకుండానే అనేశాను. ఆమెతో... "మీ రంటే నా కెందుకో విపరీతమైన ఇష్టం ఏర్పడిపోతుంది."

అలా అన్నాక అనుకున్నాను ఆమె ఏమనుకుంటుందో, ఏమంటుందో నని. కానీ ఆమె చిన్నగా, చక్కగా నవ్వింది. ఆ నవ్వే నా మనసులో ఉందనుకుంటున్న ఏదో వెలితిని తీసేస్తుంది.

"ఇందులో వింతేముంది? మాటలు పరిచయాన్నిస్తే... మనసులు ఇష్టాన్నేర్పరచుకుంయి. అది సహజం."

"అయితే నే నంటే మీకు కూడా...."

"అయిష్టం మాత్రం లేదు."

"అది ఏర్పడితే నేను భరించలేనండీ."

"మీ మాటలు వింటుంటే నే నీ మధ్య చదివిన 'వాళ్ళిద్దరు' కథ గుర్తొస్తుంది. ఆ కథ మీరు కూడా చదివే ఉంటారు. ఆ వీక్లీ మీరు తెప్పిస్తారుగా?"

చదివినట్టు తలూపాను.

"పెళ్ళికాని అబ్బాయి పెళ్ళైన ఆమెతో మీ రన్నట్లుగా అంటాడు కదా, అప్పు డామె ఏమంటుందో, ఏం చేస్తుందో అనుకున్నాను. చిన్నగా ఆ అబ్బాయి చెంప మీద కొడుతుంది. ఆ సీన్ గొప్పగా రాశాడు కదా రచయిత?"

# అందని ఆశ

## కోరుకొండ సత్యానంద్

రైళ్ళు, బస్సులు ఎన్నో ఉన్న ఈ రోజుల్లో రెండొందల కిలోమీటర్ల దూరం కష్టం కాకపోయినా... తప్పని సరైతే తప్ప... కాలక్షేపానికో, మానసిక సంతృప్తికో వెళ్ళి వచ్చే పరిస్థితులు... లెక్కలేనుకుంటే తప్ప బతకలేని నాలాంటి ఉద్యోగికి... ఉండడం కష్టం!

అందుకే.... నేను ఖాళీగా ఉన్న ప్రతిసారీ జ్ఞాపకాల ప్రవాహంలో మనసు నావ కాంతి కంటే వేగంగా అక్కడికి వెళ్తూ వస్తూ ఉంటుంది.

వినోద్, ఆనంద్... వీళ్ళు ఇటువైపు ఎక్కడికి వెళ్ళినా రాజమండ్రిలో దిగడమో, లేకపోతే ముందుగా నాకు తెలియజేస్తే నేను స్టేషన్‌కి వచ్చి రైలాగిన ఆ కాసేపు మాట్లాడుకోవడమో చేస్తుంటాము. ఇటువైపు రానివాళ్ళని నేను వైజాగ్ వెళ్ళినప్పుడు మాత్రమే కలుసుకోవాలి. అందుకే క్రిందటి నెల తప్పకుండా వెళ్ళాల్సిన ఓ పెళ్ళికి వెళ్ళినప్పుడు ముందుగా వెళ్ళాలనుకున్నది నేను వైజాగ్ వెళ్ళినప్పుడు మాత్రమే కలుసుకోగలిగే వాళ్ళ దగ్గరికి.

అన్నట్టుగానే పెళ్ళి అయిపోయింతర్వాత... ముందుగా వెళ్ళింది రాంబాబు దగ్గరకి. వైజాగ్‌ని విడిచిపెట్టి పది నెల లవుతుందేమో... పదేళ్ళ దూరమైన వాళ్ళలాగా అన్పించింది మాకు. ఒక రోజంతా వాడి నంటిపెట్టుకునే ఉన్నా మా ఇద్దరికీ

అందుకు వాడు నవ్వి - "చంద్రం! కొంతమందిని చూస్తే అలాగే అనిపిస్తుంది. అందుకు వాళ్ళ అలవాట్లు, పుట్టుకతో వచ్చే కొన్ని ఆస్పెక్ట్స్ కారణాలు. అయితే చూసేవాళ్ళ టేస్ట్‌ని బట్టి అవతల వాళ్ళ క్కూడా ఆ గొప్పతనం ఆపాదించబడుతుంది. నీ టేస్ట్‌కి ఆమె ఫీచర్స్ సరిపడ్డాయన్నమాట. అంత మాత్రన... ఆఫ్‌కోర్స్, నా దగ్గర కాబట్టి అన్నావనుకో... నీ భార్యని తక్కువ చేసి మాట్లాడకూడదు..." అన్నాడు.

నే నేదో అనబోయేంతలో ప్యూన్ వచ్చి బాస్ పిలుస్తున్నా రనడంతో చాంబర్లోకి వెళ్ళాను. మరోసారి "రాంబాబూ. ఆవిడ కళ్ళల్లో ప్రశాంతత, చక్కగా ఉండే చిన్నని నవ్వు... నేర్పుగా కట్టే ఆ చీరకట్టు, సాదా చీరలోనే ఎంతో రిచ్‌గా కన్పించడం... చక్కని మాటలు, మెత్తని గొంతు... ను వ్వెన్ని చెప్పు, ఆమె ప్రత్యేకత అంద రాడవాళ్ళకూ ఉండదురా..." అన్నాను.

రాంబాబు ఈసారి కూడా నవ్వాడు. "నాయనా చంద్రం! నీకు ఆవిడ పిచ్చి బాగానే పట్టిందిరా. ముదిరితే ప్రమాదం, కంట్రోల్ యువర్ సెల్ఫ్."

వాడ న్నట్లుగా నిజంగా నాకు వసుంధర అంటే పిచ్చి పట్టిందేమో అని అన్పించింది ఆ క్షణంలో. ఆమెతో రోజుకి కొంతసేపైనా మాట్లాడకుండా ఉండలేకపోతున్నాను. అయితే మనసులో

"అవును."

"కానీ మీరు పెళ్ళైన అబ్బాయి కదా?"

"కొంపతీసి గట్టిగా కొట్టరు కదా?"

"అవి కథలు. కానీ ఇది నిజం కదా? ఎలా కొట్టగలను?"

అలా మాటల్లో కాలాన్ని మరపింపజేసి... నా మనసులో మాటలు తెలుసుకుని తన మనసు నేమాత్రం బయటపెట్టకుండా... స్నేహానికి హద్దులు పెట్టకుండా అలా అని హద్దులు మీరిపోకుండా ... నన్ను పులకింపజేసి, మనసును మరిపించే నేర్పరి వసుంధర!

ఆ తర్వాత ఆమెతో ఇంకెపుడూ అలాంటి మాటలు అనలేదు. కానీ... ఆమెతో ఇంకా ఏదో చెప్పాలని, అది ఆమె అర్థం చేసుకోవాలని అనిపించేది. అదేమిటో నాకే పూర్తిగా తెలియడంలేదు. దాన్ని మాటల రూపంలోకి ఎలా మార్చాలో అంతకంటే తెలియడంలేదు. అందుకే ఎప్పటికైనా ఆమె ఏమన్నా నా మనసులో బావాన్ని ఆమె ముందుంచాలి - అని మాత్రం చాలాసార్లు అనుకున్నాను. కానీ ఎప్పుడూ చెప్పలేపోయాను.

చివరకు... నాకు ట్రాన్స్‌ఫరైనప్పుడు, వెళ్ళక తప్పదని తెలిసినప్పుడు... నా మనసుని పరచుకుని, ఆమెతో చెప్పాలనుకున్న విషయం ఏమిటో అర్థం చేసుకుని, దాన్ని ఎలా చెప్పాలో

అని రకరకాలుగా ఆలోచించుకున్నాను. అలా ఆలోచించుకుంటున్నప్పుడు ఒకసారి వినోద్ అన్న మాట గుర్తొచ్చింది - పాలకుండలో విషం పడినట్లు, నిర్మల తటాకంలో ఓ రాయి పడ్డట్లు?

రాంబాబుతో నే నోసారి వసుంధర గురించి చెప్తున్నప్పుడు మధ్యలో వచ్చేసి, విషయం ఏమిటని అడిగేసి రెండంటే రెండు ముక్కలు రాంబాబు చెప్తే... ఆ మాత్రంలోనే ఎంతో అర్థమైపోయిన వాడిలా, ఆడకూ - మగకూ మధ్య అంతకంటే ఇంకేమీ లేదన్నట్లుగా - 'దాని కంత డిస్కషన్ ఎందుకురా? టైమ్ చూసుకుని లాగించెయ్!' అన్నాడు. అప్పుడు నాకు కోపం అంటే వచ్చిందిగానీ అదేమిటో నోటి వెంట ఒక్కమాట కూడా రాలేదు. వినోద్ ఇంకా ఏదో అనబోతూంటే అర్థం చేసుకున్నట్టున్నాడు, వినోద్‌ని వారించి వేరే టాపిక్‌లోకి తీసుకెళ్లిపోయాడు రాంబాబు.

వసుంధర నాకు కావాలి అనుకున్నానేమో గానీ... 'అలా' కావాలి అని ఎప్పుడూ అనుకోలేదు. నిజంగా నా దృష్టి అదే అయితే ఎప్పుడో నే నలా అడగడానికి, ఆమెతో సంబంధం ముక్కలైపోడానికి ఎంతో అవకాశం ఉంది. అనుకున్నది అనుకున్నట్టుగా కాదు గానీ... ఇక్కడకు వచ్చేసే ముందు నా మనసులో మాటలు ఆమె దగ్గర అనేశాను.

"కొత్త ఊరు, కొత్త ఆఫీసు ... అలవాటు పడటానికి కొంత టైము పడుతుంది. అలవాటయ్యాక ఈ ఊరున్ని, కొత్త పరిచయాలయ్యాక ఇక్కడి వాళ్లని కొద్ది కొద్దిగా మరిచిపోతారు!"

"పుట్టి పెరిగి ఇంత వాడ్నయ్యింది ఇక్కడే. ఈ ఊరిని నే నెలా మరచిపోగలనండీ? ఇక మనుష్యుల్నంటారా, ఎవర్ని మరిచిపోయినా కొంతమందిని ఎప్పటికీ మరిచిపోలేం కదా?"

"ఆ కొంతమందీ ఎవరో?"

"అందులో మొదటి వారు మీరే?"

"అబద్ధం!"

"కాదండీ?"

"పోనీ ముఖస్తుతి. మేం ఇక్కడి కొచ్చి రెండేళ్లవుతుందేమో. నాతో మీ పరిచయం ఓ సంవత్సరం మాత్రమే. ఎన్నేళ్లగానో పరిచయం ఉన్న వాళ్లందరి కంటే నేను మొదటి దా న్నెలా అవుతాను?"

"నిజమే. కానీ మీ రయ్యారు."

"ఎందుకో?"

"ఎందుకంటే మీరు నా మనసుని తాకారు. మీ కో మాట చెప్పాలని, ఆ మాట చెప్పి ఈ ఊరు వదలి వెళ్లాలని అనుకున్నాను."

"ఏమి టది?" విస్మయంగా అడిగింది వసుంధర.

"కానీ మీ రేమనుకుంటారో అని ఆలోచిస్తున్నాను."

"చెప్పేయండి. ఇక మీదట మీ రీ ఊళ్లో ఉండరుగా?"

"వెళ్లిపోయాక.... ఇం కెప్పుడూ మిమ్మల్ని కలవద్దా?"

"నేను గుర్తుంటే, మీకు కలవాలనిపిస్తే తప్పకుండా రావచ్చు!"

"నా మాట విన్నాక ఇంక ఆ అవకాశం ఉండకపోవచ్చేమో..."

"అలాంటి భయం ఎందుకు? అంత భయంకరమైన విషయమా మీరు చెప్పేది?"

"నా దృష్టిలో అయితే కాదు."

"అభిరుచులు కలవందే స్నేహం కొనసాగదు. అలాంటప్పుడు మీరు అనుకునే దానికి భిన్నంగా నే ననుకుంటానని మీ రెలా అనుకుంటున్నారు?"

అప్పుడే నాకు కాస్త ధైర్యం వచ్చింది. అది మనసుని తెరచి మాట బయటకు లాగే నైపుణ్యమో, మాటలు కలిపి మనసుని తెలుసుకునే ప్రావీణ్యమో గానీ... వసుంధరకు ఎదుటి మనిషిని తన కనుకూలంగా మాటలాడించుకొనే ప్రజ్ఞ మాత్రం ఉందనిపించింది నా కప్పుడు.

"పెళ్లిళ్లు స్వర్గంలోనే నిర్ణయింపబడతాయన్నది నిజమో, కాదో గానీ... చేసుకున్న వాళ్లే మనసుకి నచ్చడం మాత్రం

## బాలీవుడ్ బాణీ

### సల్మా ఆగా ఫిర్ ఆగయీ

అద్భుత సౌందర్యం, అంతకుమించిన గానమాధుర్యంతో ప్రేక్షకులకు సమ్మోహితులను చేసిన సల్మా ఆగా తిరిగి బాలీవుడ్‌కు వచ్చేసింది ! గతంలో సినిమాలలో అదృష్టాన్ని పరిశీలించుకునేందుకు వచ్చి అవకాశాలు లేక నిరాశతో పాకిస్తాన్ వెళ్లింది. ఇప్పుడు 'నజరానా' అనే టెలి సీరియల్‌లో నటించడానికి బొంబాయికి వచ్చింది. ఇక్కడే ఉంటానని ఈ పాకిస్తానీ ముద్దుగుమ్మ చెబుతోంది. అన్నట్లు.... టెలీ సీరియల్‌కు సంగీతం కూడా సల్మాన్ నిర్వహిస్తోంది. చూద్దాం ఈసారి ఆమె అదృష్టం ఎలా ఉందో !

మసూద్ అన్సారి

స్వర్గం కంటే ఎక్కువ అని నా కనిపిస్తుంది. వసుంధరా... చెప్పగూడదని తెలిసీ చెప్తున్నాను, అనగూడదనుకొనీ అనేస్తున్నాను.. మీరే నాకు భార్యగా దొరికితే ఎంత బాగుండేదీ అని నా కెప్పుడూ అన్పిస్తుంది. నా మాటల్లో వక్రమైన ఆలోచన ఏదీ లేదు. మీరు నాకు సొంతం కావాలనే ఆశ కాదు నాది. నాకు మీ రొక అందుకోలేని ఆశ... అంతే!"

అనా లనుకున్నది అనేశాను ఎటో చూస్తూ. ఆమె ఏమంటుందోనని ఎదురుచూశానే గానీ, ఆమె వైపు మాత్రం చూడలేకపోయాను.

"అందని ద్రాక్ష పులుపేమో కదా?" అని వసుంధర నవ్వడంతో అప్పుడు చూశా నామె వైపు. ఏ భావమూ లేని ఆమె ముఖాన్ని చూసి ఆశ్చర్యపోయాను. అయితే ఎప్పుడూ నవ్వే నవ్వుకీ, ఈ నవ్వుకీ ఏదో తేడా మాత్రం గమనించాను.

"చంద్రం గారూ! మీ రొట్టి అమాయకులు. ఇద్దరు మగవాళ్లు స్నేహితులైతే అన్నదమ్ముల్లా కొందరు భావించుకుంటారు. తన చెల్లెల్ని ఆ స్నేహితుడి కిచ్చి పెళ్లి చేస్తే బాగుండునని మరికొందరు అనుకోవచ్చు. అదే ఒక ఆడ, మగ స్నేహితులైతే కొందరిలో అన్నా చెల్లెళ్ల భావన కలుగుతుంది. కొందరి విషయంలో స్నేహం ప్రేమై భార్యా భర్తల మవుదామనుకుంటారు. అదే పెళ్లయిపోయిన మన లాంటి వాళ్లైతే మంచి స్నేహితులుగానూ ఉంటారు, అన్నా చెల్లెళ్ల వరుసలూ కలుపుకుంటారు - కొందరు మీ రన్నట్లుగా కూడా అనుకుంటారు. అయితే పైకి చెప్పే సాహసం చాలా మంది చేయరు. వ్యక్తిగత జీవితాల్లో తమ మనసుకి కలిగే అసంతృప్తి వల్ల కూడా కొందరిలో ఆ భావన కలుగుతుంది. ఏది ఏమైనా మీ రన్న మాట నా మనసుని చేరుకుంది. అందని ద్రాక్షలు, అందుకోలేని ఆశలూ జీవితాల్లో సహజం. అయితే అవి మనసుకి అందించే భావనలు, స్పందనలు మాత్రం చాలా తీయగా ఉంటాయి. ఆ తీపిని చేదుగా చేసుకోకుండా ఉండడంలోనే మనిషి చాకచక్యం చూపించాలి."

వసుంధర మాటలు వింటుంటే రోజూ చూసే వసుంధరలా నా కన్పించడంలేదు. ఎదుటి మనిషి మనసుని చదివి అతనికి అర్థం కానివి అర్థమయ్యేలా చెప్పే మేధావిలా కనిపిస్తుంది. భారమైన గుండెతో ఆమె నుండి వీడ్కోలు అందుకొని వాళ్లింటి నుండీ, వైజాగ్ నుండీ ఇక్కడికి వచ్చేశాను. పది నెలల తర్వాత మళ్లీ ఇప్పుడు వసుంధరను కలుసుకున్నాను.

"మీ కైతే బోరు కొట్టి ఉండదు. నాకు మాత్రం బోరు కొట్టినప్పు డల్లా మీరే గుర్తొచ్చేవారు" అంది వసుంధర నా రాకకు ఆశ్చర్యపోయి, ఆనందపడిపోయి, కాఫీలు, క్షేమ సమాచారాలూ అయిపోయిన తర్వాత.

"నే నైతే మిమ్మల్ని ఎప్పుడూ గుర్తు చేసుకోలేదు. ఎందుకంటే మిమ్మల్ని మరచిపోతే కదా గుర్తు చేసుకోవడానికి" అన్నా న్నేను.

ఎప్పటిలా చక్కగా, చిన్నగా నవ్వింది.

"ఈ నెల ఇరవై ఆరో తేదీన మేం తిరుపతి వెళ్తున్నాం." చెప్పిం దామె కాసేపు అవీ ఇవీ మాట్లాడుకున్నాక.

"మీ ఫ్యామిలీ అంతా నా?"

"మా వారికి సెలవులు లేవట. ఎప్పటి నుండో వెళ్దాం అనుకుంటున్నాం. మా అక్కయ్య వాళ్లు వెళ్తుంటే, పిల్లలూ, నేనూ వాళ్లతో వెళ్తున్నాం. తిరుమలలో రిజర్వేషన్స్ అయిపోయాయి."


"ఆ. రోజు స్టేషన్‌కు వచ్చి మిమ్మల్ని కలుస్తాను."

"ఎందుకండీ శ్రమ."

"ఇందులో శ్రమేముందండీ? ట్రైన్ ఎలాగూ పది నిముషాల పైనే ఆగుతుంది. మిమ్మల్ని చూసినట్టు, మాట్లాడినట్టు ఉంటుంది కదా?"

కోచ్ నంబరు, బెర్త్ నంబర్లూ తీసుకున్నాను. నే నొచ్చేసే ముందు వసుంధరని ఓ మాట అడిగాను. "నే నిప్పుడు రాకపోయి ఉంటే మీరు తిరుపతి వెళ్లేటప్పుడు రాజమండ్రిలో రైలాగినప్పుడు నేను గుర్తొచ్చేవాడ్నా? అసలు మీ ప్రయాణం గురించి తెలియజేసేవారా?"


"అలా అని ఎందు కనుకుంటున్నారు?"



"నాకలా అనిపిస్తుంది."

"వెళ్లేటప్పుడు మీరు మీ ఆఫీస్ అడ్రస్సు ఇచ్చారు గుర్తుందా? వీలైతే రమ్మంటూ తప్పకుండా తెలియజేసేదాన్ని." ఆమె అలా అన్నందుకు నా కెంతో సంతృప్తి కలిగింది.

ఆలోచనల్లో పడిపోయి వచ్చేపోయే రైళ్లని గమనించకపోయినా 'తిరుమల ఎక్స్‌ప్రెస్' ఎనౌన్స్‌మెంట్ మాత్రం చెప్పలేదని గమనించాను. వాచీ చూసుకున్నాను. ఆరూ నలభై అయిదు. అంతలోనే అనౌన్స్‌మెంట్. మరికొద్ది నిముషాల్లో తిరుమల ఎక్స్‌ప్రెస్ వస్తుంది. కొద్దిగా లేటన్నమాట అనుకొని లేచి నిలబడ్డాను. ఫ్లాట్‌ఫాం ఇందాకటి కంటే రద్దీగా ఉంది. కాసేపట్లో ట్రైన్ వచ్చింది. వసుంధర చెప్పిన కోచ్ దగ్గర కిటికీల్లోంచి లోపలకు చూస్తూ నడుస్తున్నాను. అప్పుడే అవతల వైపునున్న సీట్లోంచి లేచి ఇటు వైపు కిటికీ దగ్గరకు వచ్చి బయటకు చూస్తోంది వసుంధర.




"వసుంధరా!" అని అనేలోగా "చంద్ర గారూ!" అని ఆమె పిలిచింది. నే నొచ్చి ఎంత సేపయిందని అడిగి, ట్రైన్ కొద్దిగా లేటని చెప్పి, వాళ్ల అక్కగార్ని పిలిచి పరిచయం చేసింది. ఆమె కొద్ది క్షణాలు ఉండి వెళ్ళి తన సీట్లో కూర్చుంది. వసుంధర పిల్లల్ని పిలిచి 'నమస్తే' చెప్ప మంది. నమస్తే చెప్పి వెళ్లిపోయారు వాళ్లు.

నా చేతిలో ఉన్న బాగ్ అందించబోతుంటే "ఎందుకండీ ఇవన్నీ?" అంది. కిటికీలోంచి బాగ్ లోపలకు వెళ్లకపోవడంతో బాగ్‌లో చేయి పెట్టి ఫ్రూట్స్ తీసుకోబోయింది. "బాగ్ కూడా మీకే. ప్రయాణంలో అవసరమవుతుంది ఉంచండి" అన్నాను.

"మా సీట్లన్నీ అటు వైపు వచ్చాయి. ఇన్‌కన్వీనియంట్‌గా ఉంది. డోర్ దగ్గరకు వస్తాను." డోర్ దగ్గరకు వచ్చి నిలబడిందిగానీ... ఎక్కేవాళ్లు, దిగేవాళ్లకు అడ్డంగా ఉందని ప్లాట్‌ఫాం మీదకు దిగి నాకు దగ్గరగా నిలబడింది. నేను తెచ్చిన బాగ్ నందిస్తూ "మీ బావగారేరి?" అని అడిగాను.

"మంచినీళ్లకని రైలాగ్గానే దిగారు."

"వచ్చేటప్పుడు దిగరాదూ, మా ఇంట్లో ఓ రెండ్రోజు లుండొచ్చు." ఆమెకు ఎలాగూ వీలుకాదని, ఆమె భర్తతో కాకుండా ఎలా వస్తుందనీ తెలిసి కూడా అడిగాను.

"మరోసారి చూద్దాం లెండి. అందరం కలసి వెళ్తున్నాం కదా, కలసి వెళ్లిపోవాలి. పిల్లలకు స్కూలు, ఆయన కూడా ఇబ్బందిపడతారు."

"వస్తా నుండండి." నే నిచ్చిన బాగ్‌తో లోపలకు వెళ్లి ఒక నిముషంలో వచ్చింది వసుంధర. ఆమె చేతిలో ఏదో చిన్న ఫై లుంది.

అంతలో వాళ్ల బావగా రనుకుంటాను - "అమ్మా వసుంధరా! సిగ్నల్ ఇచ్చేశారు. ఎక్కేయమ్మా... ఎవ రీయన?" అని నా వైపు చూశారు.

ఆయనకు నన్ను పరిచయం చేసింది. తొందరగా రమ్మని చెప్పి ఆయన రైలెక్కేశారు.

ఆమె చేతిలో ఫైలుని నా కందిస్తూ - "ఇది ఇంటికి వెళ్లి నెమ్మదిగా చదవండి. తొందరపడి ఇక్కడే చదివేస్తే మీ కేమీ అర్థం కాదు. ప్రశాంతంగా చదువుతా నంటేనే ఇస్తాను."

"అలాగే" అని ఆ ఫైలు నందుకుని "ఇంతకూ ఏమి టిది?" అని అడిగాను.

"మనను... మీ కివ్వగూడదు గానీ ఇస్తున్నాను."

అంతలో రైలు కదిలింది. రైలెక్కి గుమ్మం దగ్గర నిలబడి ఎక్కేవాళ్లకు దారి ఇస్తూ "వస్తాను. మళ్లీ ఒకటో తేదీ తెల్లవారు జామున ఇదే రైల్లో తిరిగొస్తాం. రావడానికి వీలైతే రండి ఆ ఫైలు పట్టుకుని. రాలేకపోయినా ఫర్వాలేదు, ఫైలు మాత్రం జాగ్రత్త."

రైలు వేగాన్నందుకుంది. వసుంధర చేయి ఊపి లోపలకు వెళ్లిపోయింది. ప్లాట్‌ఫాం ఖాళీ అయ్యేవరకూ అక్కడే నిల్చుండిపోయాను, ఫైలు వంక చూస్తూ. ఫైలుకి మూడు వక్కలా స్టాప్లర్ పిన్స్ వేసి ఉన్నాయి. అక్కడే చదవా లనుకున్నాను గానీ వసుంధర చెప్పిన మాటలు విని ఆగిపోయాను. రైల్వే స్టేషన్లోంచీ బయటపడి ఆ ఫైలుని స్కూటర్ బాక్స్‌లో పడేసి స్కూటర్ స్టార్ట్ చేశాను.

ఇంటి దగ్గర పిల్లలు, శ్రీమతి టీవీ ప్రోగ్రామ్‌లో పడిపోయారు. నేరుగా నా గదిలోకి వెళ్లి బోల్టు బిగించుకున్నాను. బట్టలు మార్చకుండా వాలు కుర్చీలో కూలబడ్డాను ఫైలుతో. నెమ్మదిగా స్టాప్లర్ పిన్స్ తీసి ఫైలు విప్పాను. అందులో కొన్ని కాగితాలు ఫైలు చేసి ఉన్నాయి. తేదీల్నిబట్టి క్రిందటి సంవత్సరం డైరీలోని కొన్ని పేజీలని అర్థమైంది. అయితే అవి ఫోటోస్టాట్ కాపీలు. వాటి మీద గుండ్రని అక్షరాలు. పొందికగా మననుపెట్టి రాసినట్లుగా ఉన్నాయి.

ఒక్కొక్క పేజీ చదవడం మొదలుపెట్టాను.

*** *** ***

మా పిల్లలు స్కూలుకి వెళ్తున్నప్పటి నుండీ నెల్లో మూడు వారాలు వాళ్లని స్కూలు నుండి తీసుకురావడం నా పనే. ఒక వారం మాత్రం మా ఆవిడ వెళ్తుంది, అదీ ఆఫీసు వల్ల నాకు వీలు కుదరదు కాబట్టి. తప్పక, ఏదో రొటీన్‌గా స్కూలుకి వెళ్లే నాకు ఈ మధ్య స్కూలుకి వెళ్లడం చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. అందుకు కారణం...

ఆమె?

*** *** ***

ఆమె గొప్ప అందగత్తేమీ కాదు. కానీ ఎందుకో 'చక్కని ఆడది' 'చక్కని భార్య' అని అనిపిస్తుంది నాకు. వాళ్ల పిల్లలు, మా పిల్లలు సరిగ్గా ఒకటే క్లాసులు చదువుతున్నారు. వాళ్లొచ్చే వరకూ స్కూలు ఆవరణలో ఉన్న చెట్టు కింద ఆమె, అక్కడికి దగ్గర్లో ఉండే సిమెంటు బెంచీ మీద నేను కూర్చుని ఉంటాం. ఆమె ఎప్పుడూ సిమెంటు బెంచీ మీద కూర్చోదు. ఎంతసేపైనా ఆ చెట్టు కింద నిలబడే ఉంటుంది. సిమెంటు బెంచీ మీద నేను కూర్చుంటే ఆమె ఎలా కూర్చుంటుంది? అందుకే ఈ రోజు నేను సిమెంటు బెంచీ మీద కూర్చోలేదు. అక్కడకు దూరంగా స్కూటరు మీద కూర్చున్నాను నేను. అయినా ఆమె చెట్టుకిందే నిలబడిందిగానీ బెంచీ మీద కూర్చోలేదు.

*** *** ***

ఈ రోజు స్కూలుకి కొంచెం ముందుగా వెళ్లాను. ఆమె కూడా అప్పుడే వస్తుంది. ఆమెలో ఏదైనా మాట్లాడాలి అనుకున్నాను. ఆమె చెట్టు దగ్గరకు వెళ్తుంటే "పిల్లలు రావటానికి టైమ్ పడుతుంది కదా, అలా కూర్చోండి" అని సిమెంటు బెంచీని చూపించాను.

"ఫర్వాలేదు లెండి" అంది ముక్తసరిగా. ఇంకేమైనా మాట్లాడుదా మనుకున్నానుగానీ గంభీరంగా ఉన్న ఆమెను చూసి ఇంకేమీ మాట్లాడలేకపోయాను.

ఈ రోజు మా పిల్లలు, ఆమె పిల్లలు కలిసి ఏదో మాట్లాడుకుంటూ వస్తూంటే నా కెందుకో చాలా ఆనందం కలిగింది. మా పిల్లలతోపాటు వాళ్లని కూడా దగ్గరకు తీసుకుని వాళ్ల పే ర్లడిగాను. ఆ తర్వాత ఆమె వైపు చూశాను. తన పిల్లలు వస్తే తీసుకెళ్లిపోవాలని ఎదురు చూస్తున్నట్లుగా ఉంది కానీ ఆమె ఏమీ మాట్లాడలేదు. అంతా తన విషయమే కానీ ఇం కేమీ ఆలోచించే మనిషిలా నాకు కనిపించలేదు.

*** *** ***

ఆమెలో నాకు నచ్చిన అంశం అదే. గబగబా స్కూలుకి రావడం, పిల్లలు రాగానే వెంటనే వెళ్లిపోవడం గమనిస్తుంటే పిల్లల బాధ్యత, ఇంటి బాధ్యత అంతా ఆమే చూసుకుంటుందేమో నని నా కనిపిస్తుంది. ఆమె భర్త అదృష్టవంతుడు. ఆఫీసు, ఆర్థికమైన విషయాలూ కాకుండా ఇంట్లో ప్రతిదీ నేనే చూసుకోవాలి. కాకపోతే బజారు, కిరాణా ఇలాంటివి - అదీ చిన్న చిన్న ఐటమ్స్ అయితేనే మా ఆవిడ బయటకు వెళ్తుంది. అయితే లెండింగ్ లైబ్రరీకి రోజుకి రెండుసార్లు వెళ్తుంది. ఆ వెళ్లడానికి ఒక అరగంట ముందునుంచీ ముస్తాబు. చీర నలగనివ్వదు, తల చెరగనివ్వదు. ఆమె దంతా అ దో లోకం. నా భార్య అనుకూలవతి కాదు అని అనలేను కానీ, 'ఆమె'లాంటి బాధ్యత గల ఆడది మాత్రం కాదు!

*** *** ***

ఎప్పుడూ అనుకోలేదు కానీ ఈ రోజు మాత్రం ప్రత్యేకంగా వాళ్లింటి వైపు వెళ్లాలని, ఆమె కనిపిస్తే మాట్లాడాలని అనుకున్నాను. షరా మామూలుగా మా ఆవిడ ఏదో పుస్తకం చదువుకుంటోంది. నెమ్మదిగా నేను ఇంట్లో నుంచి బయటపడ్డాను. వాళ్లింటి దగ్గర ఆమె బట్టలు ఆరేస్తూ కనిపించింది. నేను నడక 'వేగాన్ని

తగ్గించి ఆమె వైపు చూశాను. బట్టలు ఆరేస్తున్న ఆమె దృష్టి అనుకోకుండా నా మీద పడింది. ఎటువంటి భావమూ లేదు ఆమె చూపులో. కానీ నా కెందుకో కొంచెం ఆనందం కలిగింది.

ఈవిడ ఎప్పుడూ ఏదో పని చేస్తూనే ఉంటుంది. మా ఆవిడ మాత్రం ఎప్పుడూ ఏదో పుస్తకం చదువుతూనే ఉంటుంది అని అనిపించింది ఆ క్షణంలో. మరుక్షణంలో ఆమె ఇంట్లోకి వెళ్లిపోయింది. నేను ముందుకి వెళ్లిపోయాను.

*** *** ***

స్కూల్లో ఒకసారి మాత్రం నేనే కావాలని వెళ్లి ఆమెతో మాటలు కలిపాను. కొద్దిగా పరిచయం అవడం వలనో, మరేమో ఆమె బాగానే మాట్లాడింది. ఆ రోజు నుంచీ ఆ మాటల్లో నాకు బాగా నచ్చిన మాటలు -

"మావారు ఆఫీసు పనితో సతమతమై వస్తారు. ఇంక ఆయ నేం చేస్తార్లెండి!"

"ఉద్యోగం చేయకుండా పూర్తిగా హౌస్ వైఫ్‌గానే ఉన్నప్పుడు ఇంటి పనులన్నీ నేను చేసుకోవడమే ధర్మం కదండీ!"

"స్కూలుకి ఆయన్ని రమ్మంటే వస్తారు కానీ, నేనే చెప్పను. ఎందుకంటే ఆఫీసునుండి స్కూలుకి వచ్చి పిల్లల్ని తీసుకెళ్లడం ఆయనకీ కష్టమే కదా!"

"పిల్లలకి ఇప్పటినుంచీ సుఖం నేర్పితే, కష్టాలొచ్చినప్పుడు తట్టుకోలేరు. అందుకే మా పిల్లలకి స్కూటర్‌మీద స్కూలుకి రావడం, వెళ్లడం అలవాటు చేయలేదు."

*** *** ***

ఆమెలో అలసట కనిపించినా, ఎప్పుడూ విసుగు కనిపించలేదు, మాటల్లో ధ్వనించనూ లేదు. హక్కుల కోసం కాకుండా బాధ్యతల కోసం ఆలోచించే మనిషిలా కనిపించిం దామె. ఏదో చిరాకులో ఉండి ఏ చిన్న మాట అన్నా ఆడదాన్ని అణచివేస్తున్నా రన్న భావంతో మాట్లాడుతుంది మా ఆవిడ. ఈవిడ గురించి చెప్తే ఏమంటుందో? ఎదుటి ఆడదాని గురించి గొప్పగా చెప్తే సహించే ఆడవాళ్లు ఎంతమంది ఉంటారు? మా ఆవిడ కూడా సహించలేకపోవచ్చు. అందుకే ఎప్పుడూ ఈమె గురించిన ప్రస్తావన తీసుకురాలేదు మా ఆవిడ దగ్గర. ఆమెను చూస్తే అప్పుడప్పుడూ నా కనిపిస్తుంది - నాకు అలాంటి భార్య దొరికి ఉంటే బాగుండేది అని! అలాంటి భార్యేమిటి, ఆమే నా భార్యైతే ఎంత బాగుండును! కాని నా ఆశ నెరవేరనిది. ఆమె నాకు అందని ఆశ. అంతే!

*** *** ***

ఇన్నాళ్లూ ఆమెతో మాట్లాడానేకానీ, ఆమె గురించి తెలుసుకున్నానే కానీ, ఆమెను మనసులో ఇష్టపడ్డానేగానీ, ఇంతవరకూ ఆమె పేరు తెలుసుకోలేదు. ఈరోజు ఆమె ఆలస్యంగా రావడంతో, ఆమె వచ్చేలోగానే వాళ్లమ్మాయిని అడిగాను - 'మీ మమ్మీ పేరేమిటి?'' అని

"మా మమ్మీ పేరు రాజేశ్వరి" అని చెప్పింది.

అప్రయత్నంగానే నా పెదవులు కూడా 'రాజేశ్వరి' అన్నట్లుగా కదిలాయి.

*** *** ***

అంతవరకూ చదివిన నేను ఆశ్చర్యంగా ఒక్క క్షణం ఆగిపోయాను. ఒక నిముషానికి తేరుకుంటూ పేజీ తిప్పాను. ఆ పేజీ ఫోటోస్టాట్ పేజీ కాదు. బ్లాక్ ఇంక్ పెన్‌తో రాసిన పేజీ అది. దస్తూరి మాత్రం మిగతా ఫోటోస్టాట్ పేజీల్లోని దస్తూరి కాదు.

వెంటనే నా కళ్లు ఆత్రుతగా అక్షరాల వెంట పరుగులు తీశాయి.

"చంద్రంగారూ!

"మనసుకి అద్దం డైరీ. డైరీ వ్యక్తిగతమైనదే అయినా, అది చదవకూడదన్న ఇంగితం ఉన్నా అనుకోకుండా కంటపడిన కొన్ని వాక్యాలు ఒక్కోసారి ఆగనివ్వవు. అందుకే నాకు దొరికిన ఈ డైరీని తప్పని తెలిసీ చదివేశాను. అందులో కొన్ని పేజీలు న న్నెంతగానో ఆకర్షించాయి. న న్నాకర్షించిన పేజీలన్నీ చదివిన తర్వాత నా గుండె కాస్త భారమైన మాట నిజమే అయినా ఆ తర్వాత ఎందుకో నవ్వొచ్చింది.

"తిరుపతి ప్రయాణం, రాజమండ్రి స్టేషను, ఫీరు - మీ మాటలు, మీ మనసు, మీ అందని ఆశ - ఇవన్నీ గుర్తొచ్చి నా కంటపడిన ఈ డైరీలో రొటీన్ విషయాలున్న పేజీలు వదిలేసి మనసు విప్పి రాసుకున్న కొన్ని పేజీలను మాత్రం ఫోటోస్టాట్ తీయించి మీకు అందించా లనిపించింది.

"ఈ డైరీ రాసుకున్న వ్యక్తిని ఆకర్షించిన వ్యక్తి పేరు రాజేశ్వరి అని తెలియగానే మీరు కొద్దిగానైనా ఆలోచనలో పడి ఉంటారు. మీరు సరియైన ఊహకే వచ్చి ఉంటారు. అవును, ఆమె మీ భార్యే! మీరు రాజమండ్రి వెళ్లిపోయేటప్పుడు నన్ను 'మీరొక అందని ఆశ' అన్నారు గుర్తుందా? మీ భార్య కూడా 'ఓ అందని ఆశ' ఈ డైరీ రాసుకున్న వ్యక్తికి.

"ఈ ఫైలుని మీకిచ్చింది మీ భార్య మరొకరికి 'అందని ఆశ' అయిందని ఆమెను అనుమానించడానికో, ద్వేషించడానికో కాదు. అందరికీ ఆశలుంటాయని, అందులో కొన్నైనా అందని ఆశలుగా మిగిలిపోతాయని స్నేహపూర్వకంగా చెప్పడానికే!

"ఇంతకూ ఈ డైరీ రాసుకున్న వ్యక్తి ఎవరో తెలుసా? రామకృష్ణారావు - అదే, నా భర్త!

"ఈ ఫైలుని నా తిరుగు ప్రయాణంలో అందించండి. అంత ఉదయాన్నే లేచి స్టేషన్‌కు రాలేకపోయినా పరవాలేదు. ఈ ఫైలు ఎవరికంటా పడకుండా జాగ్రత్తగా ఉంచండి. అదీ వీలు కాకపోతే చింపేయండి!

"ఉంటాను -

"వసుంధర."

ఆ ఫైలుని పట్టుకుని అలా ఎంతసేపు ఉండిపోయానో, తలుపు తట్టిన శబ్దం వినిపించేసరికి ఈ లోకంలోకి వచ్చి తలుపు తీశాను.

ఎదురుగా రాజేశ్వరి!

"టీ.వీ.లో పిల్లలకి ఇష్టమైన సీరియల్ వస్తోందండీ! అదయిపోయాక ఒకసారి తలుపు తట్టాను. మీరు తలుపు తీయలేదు. అలసిపోయి నిద్రపోయారేమో అనుకుని పిల్లలచేత హోమ్‌వర్క్ చేయించాను. లోపల ఏం చేస్తున్నారు? రాగానే తాగుతారని లెమన్ వాటర్ పెట్టాను టేబుల్ మీద. తాగారా? అరే! తాగలేదా! ..."

తన ధోరణిలో తనేవేవో మాట్లాడుతోంది రాజేశ్వరి. అవేమీ నాకు వినిపించడంలేదు.

... అలసట కనిపించినా, చిరాకు కనబడని మనిషి. హక్కుల కోసం కాకుండా బాధ్యతల కోసం ఆలోచించే మనిషి - అలాంటి భార్య... కాదు కాదు ఆమే నా భార్య అయితే ఎంత బాగుణ్ను! అందని ఆశ!

డైరీలో అతను రాసిన కొన్ని పదాలే నా కళ్లముందు కదలాడుతున్నాయి. రాజేశ్వరి అందించిన లెమన్ వాటర్ తాగుతుంటే ముందుకు సాగిపోతున్న రైల్లో ఉన్న వసుంధర నా మనసుకి దూరమైపోతున్నట్లు - ఎదురుగా ఉన్న రాజేశ్వరి నా మనసు తలుపుల్ని తట్టి లోపలకి ప్రవేశిస్తున్నట్లు - విచిత్రమైన అనుభూతి!

*** *** ***

ఒకటో తేదీ ఉదయం తిరుమల ఎక్స్‌ప్రెస్ రాజమండ్రి చేరుకునే సమయానికి నేను రైల్వే స్టేషన్‌కి వెళ్లలేదు. వసుంధర ఇచ్చిన ఆ ఫైల్ని, కాగితాల్ని చింపేయలేదు. అర్థం లేని ఆకర్షణతో ఎప్పుడూ నా మనసు రెపరెపలాడకూడదని దాన్ని చాలా భద్రంగా దాచుకున్నాను.

★

